# ప్రాణం ఉన్నంత వరకు.. అండగా ఉంటా

– కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి


హాజరైన డ్వాక్రా సంఘాల మహిళలు


డ్వాక్రా మహిళలకు వైఎస్సార్ ఆసరా మెగా చెక్కును అందిస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

**లింగాల :** ప్రాణం ఉన్నంతవరకు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు అండగా ఉంటానని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం లింగాలలో నిర్వహించిన వైఎస్సార్ ఆసరా నాల్గవ విడత సంబరాల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2019 ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నవరత్నాల పథకాలను 99 శాతం అమలు చేశారన్నారు. డ్వాక్రా సంఘాల మహిళలకు 2019 నాటికి ఉన్న అప్పుల మొత్తాన్ని నాలుగు విడతలలో రుణ మాఫీ చేస్తానన్నాడు. ఆ మేరకు రూ.27 వేల కోట్ల అప్పులను చెల్లించారన్నారు. నాల్గవ విడత వైఎస్సార్ ఆసరా కింద రూ.6,500 కోట్ల నిధులు విడుదల చేశారన్నారు. వైఎస్సార్ ఆసరా, అమ్మ ఒడి, చేయూత, పింఛన్లు, విద్యార్థులకు ఇంగ్లీషు మీడియం విద్య, ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన, గోరుముద్ద వంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి విద్య, వైద్య రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. 2019 జనవరిలో 39 లక్షల మంది కేవలం రూ.1000లు మాత్రమే పింఛన్ పొందేవారని.. 2024లో 66 లక్షల మందికి రూ.3వేల చొప్పున పింఛన్లు అందుతున్నాయన్నారు. దశల వారీగా పింఛన్లు పెంచుతూ వస్తామని చెప్పిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన వాగ్దానం మేరకు పింఛన్ లబ్ధిదారులకు రూ.3 వేలకు పింఛన్ పెంచారన్నారు. పులివెందులలో మెడికల్ కళాశాలను నిర్మించడం జరుగుతోందని.. త్వరలో సీఎం వైఎస్ జగన్ ప్రారంభిస్తారన్నారు. పులివెందుల ప్రాంత రైతులు, ప్రజలు సాగు, తాగునీటి కోసం ఎన్నో పోరాటాలు చేశామన్నారు. పులివెందుల నుంచి అనంతపురం వరకు సాగునీటి కోసం పాదయాత్ర నిర్వహించి అనంతపురం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందించడం జరిగిందన్నారు. కనీసం 2 టీఎంసీల నీరు ఇవ్వాలని పోరాటాలు చేయడం జరిగిందన్నారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి శ్రీశైలం నుంచి గండికోట, గండికోట నుంచి చిత్రావతి రిజర్వాయర్ వరకు ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేశారన్నారు. అయినప్పటికి గత ప్రభుత్వ హయాంలో సీబీఆర్‌లో నాలుగైదు టీఎంసీల కంటే ఎక్కువ నీరు నిల్వ ఉంచే వీలు లేకుండా పోయిందన్నారు. జగనన్న ప్రభుత్వం వచ్చాక చిత్రావతి రిజర్వాయర్‌లోని నాలుగు ముంపు గ్రామాల ప్రజలకు రూ.270 కోట్ల పునరావాస నిధులను మంజూరు చేయడంతో 10 టీఎంసీల నీటిని నిల్వ ఉంచుకునే అవకాశం కలిగిందన్నారు. వర్షాభావ పరిస్థితులు ఏర్పడినా, కరువు పరిస్థితులు ఏర్పడినా చిత్రావతి నుంచి పులివెందుల నియోజకవర్గానికి సాగు, తాగునీటిని అందించేందుకు వీలు కల్పించామన్నారు. ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తుండటంతో టీడీపీ మోసం చేసే హామీలను తీసుకొస్తోందని.. బలం లేకపోవడంతో పవన్ కళ్యాణ్, బీజేపీ, ఎల్లో మీడియా, సీపీఐ, సీపీఎం పార్టీలతో పొత్తు పెట్టుకుని జగనన్న ఒక్కడిపై దండయాత్ర చేసేందుకు వస్తున్నారన్నారు. జగన్ ఒక్కడే కానీ కోట్లాది మంది అక్కాచెల్లెమ్మలు స్టార్ క్యాంపెయినర్లుగా నిలబడి ప్రతిపక్షాలపై యుద్ధానికి సిద్ధమవుతున్నారన్నారు. ఆరు, ఏడు వారాలలో ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని.. 2019లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తిరుగులేని అధిక్యతను తెచ్చి పెట్టారని.. 2024లో కూడా తిరుగులేని అధిక్యతను తెచ్చి పెట్టాలని ఆయన కార్యకర్తలు, నాయకులకు సూచించారు. అనంతరం డ్వాక్రా సంఘాల మహిళలకు రూ.4,38,06,664ల వైఎస్సార్ ఆసరా మెగా చెక్కును అందించారు. కార్యక్రమంలో లింగాల మండల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డి, పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, ఏపీ స్టేట్ పోలీస్ హౌస్ వేర్ కార్పొరేషన్ లక్ష్మీదేవి, డైరెక్టర్ జ్యోతి, ఏరియా కో ఆర్డినేటర్ నీలకంఠారెడ్డి, ఎంపీపీ రమాదేవి, మండల ఇన్‌చార్జి పి.వి.సుబ్బారెడ్డి, యూత్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నాగేంద్రనాథరెడ్డి, లింగాల, చిన్నకుడాల సింగిల్ విండో అధ్యక్షుడు ఎ.వి.శ్రీనివాసులరెడ్డి, రామాంజులరెడ్డి, వైఎస్సార్‌సీపీ కడప పార్లమెంటరీ కన్వీనర్లు సారెడ్డి చంద్రశేఖరరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రమేష్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అమృత, జెడ్పీటీసీ పుష్ప, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు బాబురెడ్డి, మల్లికార్జునరెడ్డి, జిల్లా యూత్ కన్వీనర్ శివకుమార్‌రెడ్డి, మండలంలోని డ్వాక్రా సంఘాల అధికారులు, వీఓఏలు, డ్వాక్రా సంఘాల మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

### పంటలకు నష్టపరిహారం అందించండి ..

**పులివెందుల రూరల్ :** పులివెందుల నియోజకవర్గంలోని సింహాద్రిపురం మండలం నక్కలపల్లె పంచాయతీ పరిధిలోని నక్కలపల్లె సమ్మర్ స్టోరేజ్ కింద భూములు నీటితో ఉప్పొంగిపోతున్నాయని.. పంటలు పెట్టిన నీటితో నిండిపోతున్నాయని.. నష్టపోయిన పంటలకు నష్టపరిహారం అందించాలని నక్కలపల్లె, బలపనూరు గ్రామాలకు చెందిన రైతులు కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి విన్నవించారు. దీనికి ఆయన స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి పంటలలో నీరు నిల్వ లేకుండా ఉండేందుకు చర్యలు చేపడతామన్నారు.

### రేపు ప్రముఖ వైద్య నిపుణులు రాక

**పులివెందుల :** పట్టణంలోని స్థానిక భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(గంగిరెడ్డి ఆసుపత్రి)లో ఆదివారం ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ప్రముఖ కిడ్నీ వైద్య నిపుణులు డాక్టర్ దినేష్‌కుమార్‌రెడ్డి కిడ్నీలో రాళ్లు, కిడ్నీలో వాపు, కిడ్నీలో గడ్డలు, కిడ్నీ అండ్ యూరిన్ ఇన్ఫెక్షన్, మూత్ర సమస్యలు, పోస్టేట్ గ్రంథి సమస్యలు, అంగ సమస్యలు, చిన్నపిల్లల అంగం, చిన్న పిల్లల గజ్జలలో వాపు, బీజము సమస్యలు, సెక్స్ సమస్యలు, పిల్లలు పుట్టకపోవడం తదితర సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. అలాగే కర్నూలు విశ్వభారతి ఆసుపత్రి నుంచి ప్రముఖ గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ హితేష్‌రెడ్డి గుండె జబ్బుల సంబంధిత వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. అలాగే ప్రముఖ షుగర్ స్పెషలిస్ట్ డాక్టర్ హర్షవర్ధన్‌రెడ్డి ఉచిత షుగర్ పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలు ఇస్తారన్నారు. పరీక్షలు చేయించుకోవాలనుకునే వారు పడగడుపున ఏమి తినకుండా రావాలన్నారు. పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9963170177, 08568286189 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

### నేడు మాఘ పౌర్ణమి వేడుకలు

**వీరపునాయునిపల్లె :** సంగాలపల్లెలోని శ్రీ శివకృష్ణ గోశాల, పాలగిరి క్రాస్ వద్ద వెలసిన అవధూత కాశిరెడ్డి నాయన, సాయిబాబా ఆలయంలో శనివారం మాఘ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శనివారం ఉదయం గోశాలలోని గోమాతలకు పూజలు, అనంతరం భజన కార్యక్రమాలు, కాశిరెడ్డి నాయన, సాయిబాబా ఆలయంలో ఉదయం మూల విరాట్‌కు అభిషేకాలు, సాయంత్రం గ్రామోత్సవం ఉంటుందని, భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

## క్లుప్తంగా

### జగనన్న కాలనీలో వైద్య శిబిరం


రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ స్నేహ ప్రత్యూష

**పులివెందుల రూరల్ :** పట్టణంలోని జగనన్న కాలనీలో శుక్రవారం వైద్యాధికారి డాక్టర్ స్నేహ ప్రత్యూష 180 మందికి వైద్య సేవలు అందించి రక్త పరీక్షలు నిర్వహించారు. అలాగే కూలీలకు మలేరియా, డెంగీ వ్యాధుల గురించి అవగాహన కల్పించి నీటి తొట్లల్లో నిల్వ ఉన్న లార్వాల నిర్మూలన అబైట్‌ను పిచికారి చేయించారు. దోమల వ్యాప్తిని అరికట్టుటకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్లు సిద్దయ్య, సతీష్‌కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ లక్ష్మీకళ్యాణి, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళీ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రైవేట్ విద్యాసంస్థల్లో దరఖాస్తుల ఆహ్వానం


**చెన్నూరు :** ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం కింద మండలంలోని ప్రైవేట్ విద్యాసంస్థల్లో 25 శాతం ప్రవేశాలకు ఫిబ్రవరి 23 నుంచి మార్చి 14 వరకు ఆన్‌లైన్ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకోవాలని ఎంఈఓ గంగిరెడ్డి తెలిపారు. శుక్రవారం అయన విలేకరులతో మాట్లాడుతూ ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం కింద మండలంలోని ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం వరకు ఉచిత రిజిస్ట్రేషన్లు ఉంటాయని, రిజిస్ట్రేషన్ ప్రక్రియ సచివాలయ పరిధిలో పూర్తి చేసుకోవాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సీట్ల కేటాయింపు అనాథ పిల్లలు, హెచ్ఐవీ బాధితులు, దివ్యాంగులకు 5 శాతం, అలాగే ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 4 శాతం, బీసీ, మైనార్టీ, ఓసీలకు 6 శాతం ఉంటుందన్నారు. విద్యార్థులు 2 జూన్ 2018 నుంచి 31 మే 2019 మధ్యలో జన్మించి ఉండాలన్నారు.

### శివరామకృష్ణకు డాక్టరేట్



**జమ్మలమడుగు :** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి చెందిన కామర్స్ అధ్యాపకుడు శివరామకృష్ణ గ్లోకల్ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకోవడం తమ కాలేజీకి ఎంతో గుర్తింపుతీసుకువచ్చిందని కాలేజి ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ తెలిపారు. శివరామకృష్ణ గ్లోకల్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా ఉన్న డాక్టర్ సంజయ్ మిశ్ర ఆధ్వర్యంలో రోల్ ఆఫ్ సోషియల్ మీడియా మార్కెటింగ్ ఎన్హాన్సింగ్ బ్రాండ్ లాయల్టీపైన చేసిన పరిశోధనకు ఫిబ్రవరిలో డాక్టరేట్ ప్రధానం చేసినట్లు తెలిపారు

### సింహవాహనంపై శ్రీరంగనాథుడు



**పులివెందుల టౌన్ :** పట్టణంలోని పూలంగళ్ల సర్కిల్ వద్ద ఉన్న శ్రీరంగనాథ కాంప్లెక్స్‌లో నిర్వహించే బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు శుక్రవారం శ్రీరంగనాథుడు సతీసమేతుడై రాత్రి సింహవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణ పురవీధులైన మెయిన్ బజార్, ముత్యాల వారి వీధి, గాడిచర్ల వీధి, అమ్మవారిశాల మీదుగా స్వామివారి ఊరేగింపు జరిగింది. మంగళ వాయిద్యాల నడుమ స్వామివారు వస్తుంటే భక్తులు పూజాద్రవ్యాలు కాయకర్పూరాలను సమర్పించి తమ మొక్కు తీర్చుకున్నారు. ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణరాజేష్‌శర్మ ఆధ్వర్యంలో స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. ఉభయదారులచే ప్రత్యేక పూజలు చేయించారు. కార్యక్రమంలో ఆలయ ఆలయ చైర్మన్ సుధీకర్‌రెడ్డి, ఈఓ రమణలు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షించారు. బ్రహ్మోత్సవ ప్రాంగణంలో శ్రీధర్‌శర్మచే భక్తి గీతాలను ఆలపించారు. రాత్రి భాగవతారిని ప్రమీలచే గొప్ప హరికథా కాలక్షేపం నిర్వహించారు. భక్తులు హాజరై దేవదేవున్ని దర్శించుకున్నారు.

### ఓటు హక్కు వజ్రాయుధంలాంటిది

**జమ్మలమడుగు :** ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని డీటీ వేణుగోపాల్ తెలిపారు. శుక్రవారం కేంద్ర ప్రభుత్వం, యువజన వ్యవహారాల, క్రీడా మంత్రిత్వశాఖ, నేహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో ఓటుహక్కు, నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.

## అంధుల ఆశ్రమంలో అన్నదానం


వైఎస్ భాస్కర్‌రెడ్డి జన్మదిన కేక్‌ను కట్ చేస్తున్న మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ వైఎస్ ప్రమీలమ్మ


అంధులకు భోజనం అందిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు

**పులివెందుల :** పులివెందుల వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వైఎస్ భాస్కర్‌రెడ్డి 74వ జన్మదిన సందర్భంగా శుక్రవారం పట్టణంలోని శ్రీ వీరానారాయణస్వామి అంధుల ఆశ్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే మాజీ కౌన్సిలర్ హేమలత, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ వైఎస్ ప్రమీలమ్మ ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేశారు. పట్టణంలోని బొగ్గుడుపల్లె రోడ్డులోని తూర్పు ఆంజనేయస్వామి ఆలయంలో 101 టెంకాయలు కొట్టారు. అలాగే స్థానిక నగరిగుట్ట పీర్లచావిడి వద్ద ఆవార్డు కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేశారు. అలాగే స్థానిక కోతి సమాధి ఆలయ సమీపంలో ఉన్న శివాలయంలో శివదీక్ష స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు తోటంశెట్టి హరి, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, జేసీఎస్ కన్వీనర్ పార్నపల్లె కిశోర్, కో ఆప్షన్ చంద్రమౌళి కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత జగనన్నదే


వలంటీర్లకు సేవ పురస్కారాలు అందజేసిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి


లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

**ఎర్రగుంట్ల :** వైఎస్ జగనన్న పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చారని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని రంగసాయిపురంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలతో ప్రజలు పొందిన లబ్ధిని వివరిస్తూ.. అలాగే వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆశీర్వాదించాలని ఆయన ప్రజలను కోరారు. ప్రస్తుతం అర్హత కలిగిన వారందరికీ స్థలాలిచ్చి సొంతింటి కలను సాకారం చేశామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎం. హర్షవర్ధన్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ సుబ్బమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు రామలక్షుమ్మ, నాయకులు మోహన్‌రెడ్డి, జయప్రకాశ్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, సుబ్బరాయుడు, నరేంద్రరెడ్డి, సుబ్బారెడ్డి, మల్లేశ్వరరెడ్డి, రమణ, సుబ్బరాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**వలంటీర్ వ్యవస్థ దేశంలో ఎక్కడా లేదు**

దేశంలో ఎక్కడాలేని విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం వలంటీర్ల వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు చేరుతున్నాయని ఎమ్మెల్యే మూలె సుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చిలంకూరులో ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన వలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఆయన ఐదు మందికి సేవ రత్న, మిగిలిన వారికి సేవ మిత్ర పురస్కారాలు అందజేసి మాట్లాడారు. వలంటీర్లు అంటేనే జగనన్న సైన్యమన్నారు. వలంటీర్లు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా పనిచేస్తున్నారన్నారు.

కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి, ఎంపీడీఓ రహంతుల్లయ్య, గ్రామ సర్పంచ్ వై. లక్ష్మీదేవి, ఎంపీటీసీ సభ్యులు కొండయ్య, సుబ్బారెడ్డి, అమరావతి, నాయకులు, మోహన్‌రెడ్డి, కొండారెడ్డి, రామకృష్ణ, రఘునందన్‌రెడ్డి, హౌసింగ్ డైరెక్టర్ డెవిడ్, వలంటీర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

**సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ**

స్థానిక పార్టీ కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి అందజేశారు. మండలం, పట్టణ పరిధిలో ఆనారోగ్యంతో బాధపడుతున్న వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి నిధి నుంచి వచ్చిన చెక్కులను లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి తదితరలు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యంపై సీఎం ప్రత్యేక శ్రద్ధ


జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను అందిస్తున్న ఎంపీడీఓ దివిజా సంపతి, తదితరులు

**వేంపల్లె :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందించడంతోపాటు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేద ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టారని ఎంపీడీఓ దివిజా సంపతి తెలిపారు. శుక్రవారం మండలంలోని అలిరెడ్డిపల్లె గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి పేద వాడికి కార్పొరేట్ వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలతోపాటు ప్రజా ఆరోగ్యం కాపాడాల్సిన బాధ్యత మన ప్రభుత్వంపై ఉందన్న సంకల్పంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను ఏర్పాటు చేశారన్నారు. అందులో భాగంగా నలుగురు సీనియర్ వైద్యులు, 60 మంది వైద్య సిబ్బంది పాల్గొని ఆ సచివాలయ పరిధిలో ఉన్న దీర్ఘ, స్వల్ప కాలిక వ్యాధులను పరీక్షించి తగిన వైద్య సహకారం అందించాలని తెలిపారు. అవసరమైన వారికి ప్రభుత్వం సొంత ఖర్చులతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి రెఫర్ చేస్తామన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ మల్లికార్జునరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ మల్లికార్జున, సెక్రటరీ లక్ష్మణరావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

### నేడు సాయిబాబాకు 108 బిందెల పాలాభిషేకం

**పులివెందుల టౌన్ :** స్థానిక పార్నపల్లెరోడ్డులోని షిర్డిసాయిబాబా ఆలయంలో శనివారం మాఘశుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు భక్తులతో 108 బిందెల పాలాభిషేకం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త శ్రీరాంసుబ్బయ్య తెలిపారు.

ప్రతి ఏడు సాయిబాబాకు మాఘమాసంలో పౌర్ణమిని పురస్కరించుకుని పాలాభిషేకం నిర్వహిస్తున్నామన్నారు. కావున భక్తులు తమ వెంట పాలు తీసుకునివచ్చి స్వయంగా పాలాభిషేకం చేసుకొనే వీలుందని ఆలయ అర్చకులు మురళీ తెలిపారు. అనంతరం బాబాను ప్రత్యేకంగా అలంకరించి షిర్డిలో మాదిరి మరాఠి హరతులతో మహామంగళ హారతి ఇచ్చి తీర్థప్రసాదులు ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున ప్రతిఒక్కరు పాలతో హాజరై బాబా కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

## ఘనంగా సువర్చలాదేవి సమేత హనుమాన్ కల్యాణం


కల్యాణ మహోత్సవంలో తాళిని చూపుతున్న అర్చకులు

**వల్లూరు :** మండలంలోని పైడికాలువలో శ్రీ రాజ్యలక్ష్మీ సమేత చెన్నకేశవస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజైన శుక్రవారం శ్రీ సువర్చలాదేవి సమేత హనుమాన్ కల్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు స్వామి హరినారాయణ ఆధ్వర్యంలో ఉత్సవ మూర్తులను కొలువు దీర్చారు. అధిక సంఖ్యలో భక్తులు కల్యాణ మహోత్సవాన్ని తిలకించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. వేద పండితుల పారాయణాలు అందరినీ ఆకర్షించాయి. అలాగే నేడు శనివారం రాజ్యామల యాగం, పూర్ణాహుతి, కుంభాభిషేకం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి కల్యాణం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం అన్నదానం ఉంటుందన్నారు.

## ఘనంగా శ్రీవేంకటరమణుడి బ్రహ్మోత్సవాలు


సూర్యప్రభ వాహనంపై పురవీధులలో వేంకటరమణుడు

**పులివెందుల టౌన్ :** శ్రీవేంకటరమణుడు ఆలయంలో వారం రోజులుగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయం సూర్యప్రభ, రాత్రి చంద్రప్రభ వాహనాలపై కొలువుతీరి భక్తులు దర్శనమిచ్చారు. భక్తులు గోవింద నామస్మరణలతో దేవదేవుని ఆరాదించారు. స్వామివారు తమ ఇంటి ముంగిటకు రాగానే గోవిందా అంటూ భక్తి పారవశ్యంతో పూజాద్రవ్యాలు, కాయకర్పూరాలు సమర్పించి వేడుకున్నారు. సాయంత్రం ఊంజల్ సేవ అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. పట్టణ పురవీధులైన పూలంగళ్ల సర్కిల్, మెయిన్ బజార్, ముత్యాలవారివీధి, గాడిచర్లవీధి, అమ్మవారిశాల వీధులమీదుగా భక్తులకు దర్శనమిచ్చి కనువిందు చేశారు. ముందుగా ఆలయంలో ఉదయం సుప్రభాత సేవ, తోమాలసేవ, సహస్రనామార్చన, నివేదన, నిత్య హోమం, కలశారాధన, పూజాది కార్యక్రమాలను నిర్వహించారు.

**నేడు బ్రహ్మరథోత్సవం :**

శ్రీవేంకటరమణుడి బ్రహ్మోత్సవాలలో భాగంగా 9వ రోజు శనివారం శ్రీవేంకటరమణుడు బ్రహ్మరథంపై పట్టణ పురవీధులలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఉదయం 9 గంటలనుంచి బ్రహ్మరథోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కోలాటం, చెక్కభజన, కళా బృందం తదితర కళా బృందాలు రథోత్సవం వెంట పాల్గొంటాయన్నారు. భక్తులు బ్రహ్మరథోత్సవాన్ని దర్శించి తరించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## పులివెందులలో అంబేద్కర్ విగ్రహం ఊరేగింపు


పులివెందులలో అంబేద్కర్ విగ్రహాన్ని ఊరేగిస్తున్న దళిత నాయకులు

**పులివెందుల టౌన్ :** భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు పులివెందుల పట్టణంలోని నగరిగుట్ట క్రిష్టియన్‌లైన్‌లో ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా శుక్రవారం పులివెందుల పట్టణంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని డప్పు వాయిద్యాల నడుమ ఘనంగా ఊరేగించారు. స్థలదాత మల్లెం జార్జి, దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు కోలా ప్రసాద్ అంబేద్కర్ విగ్రహాన్ని అందించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో దళితులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో వేల్పుల పంచాయతీ

- రూ.4.63 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు
- మూడు ఆలయాలలో నూతన విగ్రహ ప్రతిష్ట వేడుకలు
- ఈనెల 26న ఎంపీచే ప్రారంభం


వేల్పులలో నూతనంగా నిర్మించిన ప్రాథమికోన్నత పాఠశాల


గ్రామంలో నిర్మించిన చెన్నకేశవస్వామి ఆలయం

**వేముల :** మండలంలోని వేల్పుల పంచాయతీ పరిధి వేల్పుల, బెస్తవారిపల్లె గ్రామాల్లో అభివృద్ధి ముందడుగు వేసింది. ఈ గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ మండల పరిశీలకుడు లింగాల రామలింగారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ లింగాల ఉషారాణిలు ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధికి బాటలు వేశారు. గ్రామాల్లో రూ.4.63 కోట్ల పాడా నిధులతో పాటు సుమారు రూ.50 లక్షల మేర సొంత నిధులు ఖర్చు చేసి అభివృద్ధి పనులు పూర్తి చేశారు. గ్రామంలోని వీధులలో అండర్ డ్రైనేజీని ఏర్పాటు చేశారు. గ్రామానికి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధిలో వేల్పుల పంచాయతీని ఆదర్శంగా నిలిపారు. వేల్పుల, బెస్తవారిపల్లె గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను రూ.2.40 కోట్ల పాడా నిధులతో వీటిని నిర్మించారు. అలాగే బెస్తవారిపల్లె సమీపంలో రూ.40 లక్షలతో భ్రమరాంబిక ఆలయం, వేల్పులలో రూ.75లక్షలతో చెన్నకేశవస్వామి ఆలయం, రూ.40 లక్షలతో ఆంజనేయస్వామి ఆలయాలను ఎండోమెంట్ నిధులతో నిర్మించారు. ఈ నిధులలో రూ.35 లక్షల మేర సొంత నిధులు వెచ్చించారు. అలాగే గ్రామీణ కళలను ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో మండల పరిశీలకుడు లింగాల రామలింగారెడ్డి చెక్కభజన, కోలాటం పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.50వేలు, రెండవ బహుమతి రూ.40వేలు, మూడవ బహుమతి రూ.30వేలు, నాల్గవ బహుమతి రూ.20వేలు, 5వ బహుమతి రూ.10వేల చొప్పున ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే గ్రామంలో ఆలయాల విగ్రహ ప్రతిష్టను పురస్కరించుకుని రాష్ట్రస్థాయి సీనియర్ విభాగపు బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పోటీలలో మొదటి బహుమతి రూ.2 లక్షలు, రెండవ బహుమతి రూ.1.50 లక్షలు, మూడవ బహుమతి రూ.1.20 లక్షలు, నాల్గవ బహుమతి రూ.లక్ష, 5వ బహుమతి రూ.80 వేలు, 6వ బహుమతి రూ.70 వేలు, 7వ బహుమతి రూ.60 వేలు, 8వ బహుమతి రూ.50 వేలు, 9వ బహుమతి రూ.40 వేలు, పదవ బహుమతి రూ.30వేలు, 11వ బహుమతి రూ.20 వేలు, 12వ బహుమతి రూ.10 వేల చొప్పున అందించనున్నారు.

**ఈనెల 26న వేల్పులలో ఎంపీ పర్యటన :**

కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఈనెల 26వ తేదీన వేల్పులకు రానున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.4.63 కోట్ల మేర అభివృద్ధి పనులను ప్రారంభిస్తారన్నారు. అలాగే అయ్యప్ప భక్తుల కోసం గ్రామంలో రూ.30లక్షల పాడా నిధులతో నూతన భవనానికి శంకుస్థాపన చేయనున్నారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.